## మిరుదొడ్డిలో వివాహిత అనుమానస్పద మృతి హత్య చేశాడని బంధువుల ఆందోళన

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 9. వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకుంది భర్తనే హత్య చేశాడంటూ మృతురాలి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు అదనపు కట్నం కోసం గతంలో వేధింపులకు గురి చేయడం జరిగిందన్నారు సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం లో గోరం చోటు చేసుకుంది మొగుళ్ల పద్మ కమలాకర్ కు రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింధని కుటుంబ సభ్యులు తెలిపారు కొద్ది రోజులుగా

స్థాపిగా జరిగిన సంసారం లో అదనపు కట్నం తోపాటు అనుమానంతో భర్త కమలాకర్ ను పద్మను వేధించడం ప్రారంభించడం జరిగిందని బంధువులు ఆరోపించారు గతంలో పద్మను శారీరకంగా వేధించడంతో కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో పెద్దల సమక్షంలో చెప్పడం జరిగింది అన్నారు ఉదయం భార్య పద్మతో భర్త కమలాకర్ గొడవ పెట్టుకొని వెళ్లడం జరిగిందని కొద్దిసేపటి గమనించిన కుటుంబ సభ్యులు భార్య బెడ్ రూమ్ లో మృతి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు వెంటనే పద్మ కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని తమ కూతురిని హత్య చేసిన నిందితుడని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు హత్య చేసి పారిపోయిన కమలాకర్ ని తీసుకురావాలని పోలీసులతో బంధువులు వారించారు కొద్దిసేపు మృతురాలు ఇంటి ముందు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తు ప్రారంభించారు.





## జియాపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

( వాయిస్ టుడే డిసెంబర్:09) జియాపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు. వారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి పిల్లలకు నాయకులు కేక్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జియాపల్లి మాజీ సర్పంచ్ మన్నే రాజేశ్వర్, వరిగంటి శ్యామ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొలిచెల్మి శ్యామ్, జియాపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మొహమ్మద్ అన్వర్, మండల యూత్ ఉపాధ్యక్షుడు వరిగంటి సాయినాథ్, మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మహాలక్ష్మి స్కీంతో ఆర్టీసీ బస్సును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శశాంక

వాయిస్ టుడే ప్రతినిధి (మహబూబాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకం మహాలక్ష్మి స్కీం మరియు ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా మహిళలకు ఉచితముగా బస్సు సౌకర్యార్థం బస్సును గవర్నమెంట్ హాస్పిటల్ నందు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక లి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మహాలక్ష్మి స్కీంలో భాగంలో టికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, DM&HO గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్, డి ఆర్ డి ఓ, డిఎం, డిపో సూపర్డెంట్, మహిళా అధికారులు, మహిళ ప్రయాణికులు తదితరులు బస్సులో మహబూబాబాద్ డిపో వరకు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎం శివ ప్రసాద్ మాట్లాడుతూ ఇది మహిళల కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి పథకమని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలందరూ ఆర్టీసీ బస్సులు ఆదరించాలని కోరడం జరిగింది.



## ప్రారంభమైన అయ్యప్ప స్వామి వారి 'పంబా ఆరాట్' మహొత్సవం

అధిక సంఖ్యలో హాజరైన భక్తులు, ప్రజలు. నర్సంపేట(వాయిస్ టుడే) శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్-నర్సంపేట ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో నిర్వహించిన పంబాఆరాట్ మహొత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్ది సుదర్శన్ రెడ్డి అయ్యప్ప స్వామి భక్తుడిగా గత 20 సంవత్సరాలుగా మాదన్నపేట కట్టపై నిర్వహిస్తున్న "పంబా ఆరాట్" మహొత్సవానికి మహా అన్నదాతగా పెద్ది సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన అయ్యప్ప భక్తులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య అసెంబ్లీ హాల్లో ప్రమాణస్వీకారం

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య శనివారం రోజు అసెంబ్లీ హాల్లో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణ పత్రాన్ని చదివి ప్రోటేం టు స్పీకర్ ను కలిసి అభివాదము తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.



## భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీ హాల్లో ప్రమాణస్వీకారం

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం రోజు అసెంబ్లీ హాల్లో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణ పత్రాన్ని చదివి ప్రోటేం టు స్పీకర్ ను కలిసి అభివాదము తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.

## పిట్లంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 9 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోని శనివారం పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ ప్యాకెట్ మరియు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధ్యక్షులు జంబిగే హన్మాండ్లు, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బొడ్ల రాజు, వాకిల్ రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, సిద్ధంశెట్టి రంజిత్ కుమార్, ఆవుసుల నరసింహ చారి , యువ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, హైదరాబాదులో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు, జీరో టిక్కెట్లను అందజేస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తదితరులు దృశ్యం. భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## శాంతినగర్ శివాజీ యూత్ ఆధ్వర్యంలో పోచారం శ్రీనివాస్ డ్డి మర్యాదపూర్వకగా కలిశారు



కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 9 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : బాన్సువాడ లోని ఆయన నివాసంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కి పుష్పగుచం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగయ్య, సాయగౌడ్, ప్రవీణ్ గౌడ్,విజయ్ కుమార్, భాస్కర్, చింటూ, సాయి, గణేష్ పాల్గొన్నారు.

## మాందాపూర్ లో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9 (వాయిస్ టుడే) బీబీపేట మండలం మాందాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశరు. సోనియా నాయకత్వంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు చింతకుంట రాకేష్ రెడ్డి, రోడ్డ రాజు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింలు, బాబు లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9 (వాయిస్ టుడే) మాచారెడ్డి చౌరస్తా నందు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రుణం కాంగ్రెస్ పార్టీ గెలుపు ద్వారా తెలంగాణ ప్రజలు తీర్చుకోవడం జరిగిందని తెలియజేయడం జరిగింది. అలాగే ఏదైతే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన ఆర్ గ్యారంటీలలో భాగంగా ఈరోజు నుండి మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం మహిళలకి, పదిలక్షల రాజీవ్ఆరోగ్యశ్రీ బీమా పథకం అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మాజీ మంత్రివర్యులు శ్రీ షబ్బీర్ అలీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మినుకురి బ్రహ్మానందరెడ్డి, మండల మహిళా అధ్యక్షులు అంకం సిద్దవ్వ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నౌసిలల్ నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల ఎస్సీసెల్ పొదర్ల రామచంద్రం, ఎస్టీ సెల్ శంకర్ నాయక్, పోడు భూముల కమిటీ చైర్మన్ ఒడ్డె కొమురయ్య, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,భన్సి నాయక్, జూకన్టి శ్రీనివాస్ రెడ్డి, మిద్దె నవీన్ గౌడ్,సతీష్, తిరుపతినాయక్, సుంకపక చంద్రం, రాజలింగం, ఐలయ్య,స్వామి నాయక్, నరేష్, రామ్ సింగ్,సురేష్, మహేష్, అలీఖాన్ ,సదర్ నాయక్, మాన్సింగ్, తిరుపతి, మక్బూల్,శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, రాజిరెడ్డి,బుర్ర ఆంజనేయులుగౌడ్ , బుసలింగం, దేవరాజు, కమాటీ రమేష్, అనాచి బాలకిషన్, రవీందర్ నాయక్, రవినాయక్, ప్రకాష్ నాయక్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకమును మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9 (వాయిస్ టుడే) కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పథకమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేయూత ద్వారా రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం రూ.10 లక్షలకు పెంచిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మహాలక్ష్మి పథకంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు వెంట తీసుకెళ్లాలని సూచించారు. మహిళలకు రక్షణతో పాటు మహిళా సాధికారితను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తారని తెలిపారు. మహిళలు, విద్యార్థులు, ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. టిఎస్ఆర్టిసి పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ సర్వీసులో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చని సూచించారు. కామారెడ్డి బస్టాండులో మహాలక్ష్మి పథకం కింద రెండు ఆర్టీసీ బస్సులలో మహిళలను ఎక్కించుకొని ఒకటి సదాశివ నగర్, మరొకటి తాడ్వాయి మండలం వరకు వెళ్లి తిరిగి కామారెడ్డి బస్టాండ్ కు రెండు బస్సులు వచ్చాయి. ఈఆర్ టి సి బస్సులో మహిళలతో పాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ, ఆర్టీసీ డిఎం ఇంద్ర, అధికారులు ప్రయాణించారు. ప్రయాణ సమయంలో కలెక్టర్, ఎస్పీ లతోపాటు మహిళలకు జీరో టికెట్ను ఆర్టీసీ అధికారులు అందించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారిని వాణి, డిపిఎం సుధాకర్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

